క్లుప్తంగా

టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి చేరిక



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి

వేముల : మండలంలోని దాగలేరు గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సోమవారం వైఎస్సార్సీపీలోకి చేరారు. వైఎస్సార్సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అందిస్తున్న సంక్షేమ పాలన, పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేవ దుతున్న అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిల గెలుపుకోసం పాటు పడతామని, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డయ్య, శ్రీనివాసులరెడ్డి, వెంకటసుబ్బయ్య, సర్పంచు అర్జున, తదితరులు పాల్గొన్నారు.

నిల్వ ఉన్న నీళ్లు తొలగింపు



అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద ఉన్న నీటిని తొలగిస్తున్న దృశ్యం

కమలాపురం : మండల పరిధిలోని ఎర్రగుడిపాడు గ్రామంలోని రైల్వే అండర్ బ్రిడ్జి కింద నిల్వ ఉన్న నీటిని వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి ట్రాక్టర్ల సాయంతో తొలగించారు. కొన్ని రోజులుగా ఈ నీరు నిల్వ ఉండటంతో పాదచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడేవారు.

అరుదైన వ్యక్తిత్వం గల నాయకుడు శివానందరెడ్డి

వేంపల్లె : అరుదైన వ్యక్తిత్వం గల నాయకుడు మాజీ శాసన సభ్యుడు, కళాశాలల యజమాని కందుల శివానందరెడ్డి అని ఐటీఐ ప్రిన్సిపాల్ ప్రసాద్‌రావు అన్నారు. సోమవారం స్థానిక ఐటీఐలో కందుల శివానందరెడ్డి 75వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆయన నివాళులర్పించి మాట్లాడారు. ఎన్నో విద్యాసంస్థలు స్థాపించి ఎంతో మందికి విద్యాబోధన కల్పించిన మహనీయుడన్నారు. అలాగే సాంకేతిక కళాశాలలను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు.

ప్రజాదరణ చూడలేకనే దాడులు

వీరపునాయునిపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర వ్యాప్తతంగా వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక తెలుగుదేశం నాయకులు దాడులకు పాల్పడుతున్నారని మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని పేదల ప్రేమాభిమానాలు పొందడంతో పాటు వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన అన్నారు. తెలుగుదేశం నాయకులు అది చూసి ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రాఘవ యాదవ్, రమేష్‌కుమార్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, సర్పంచులు సౌజన్యకుమార్‌రెడ్డి, విజయ్‌కుమార్ యాదవ్, మండల బీసీ నాయకుడు ప్రతాప్‌యాదవ్, మాజీ సర్పంచు పుల్లారెడ్డి, నాయకులు బ్రహ్మానందరెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మైలవరం మండలం దొడియం గ్రామానికి చెందిన గర్భిణి మహిళకు 108 వాహనంలో ప్రసవం చేశారు. వాహన ఈఎంటీ రమేష్ సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. దొడియం గ్రామానికి చెందిన గోన కీర్తికి పురిటి నొప్పులు రావడంతో భర్త గోన సాల్మన్‌తోపాటు కుటుంబం సభ్యులు సోమవారం రాత్రి 108 వాహనానికి సమాచారం అందించారు. దీంతో 108 వాహనం అక్కడికి చేరుకుని గర్భిణీ మహిళను జమ్మలమడుగు పట్టణానికి తీసుకు వస్తుండగా మార్గమధ్యలో గంగుల నారాయణపల్లె గ్రామం వద్దకు రాగానే నొప్పులు అధికమయ్యాయి. 108 సిబ్బంది వాహనంలోనే ఆమెకు ప్రసవం చేశారు. తల్లీబిడ్డ ఇరువురు క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

వేంపల్లె : ప్రజలు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని వేంపల్లె అగ్నిమాపక కేంద్రం ఇన్‌చార్జి అధికారి కృష్ణమూర్తి తెలిపారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సర్కిల్ బస్టాండు ప్రాంతంలో అగ్నిప్రమాదాల నివారణపై కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే అగ్నిమాపక నీటి విన్యాసాలు చేశారు. చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా సంభవించే పెను ప్రమాదాలు నివారించడమే లక్ష్యంగా ప్రతీ ఏటా వారోత్సవాలు నిర్వహిస్తారన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు కొన్ని మెలకువలు పాటించాలని అగ్నిమాపకశాఖ అధికారి సత్యంరెడ్డి తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం 2వ రోజు పాతబస్టాండ్‌లో అగ్నిమాపకశాఖ అధికారులు ప్రజలకు సూచనలు సలహాలు అందజేశారు.

వైఎస్ జగన్ అంటే.. ఓ నమ్మకం, భరోసా



వీఎన్‌పల్లె : ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



మైలవరం : పథకాలను ఓటరుకు వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే ప్రజలకు ఒక నమ్మకం, భరోసా అని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నా రు. మండలంలోని యలంకూరుపల్లె, గార్లమిట్టపల్లె, యు.వెంకటాపురం గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, జెసీఎస్ కన్వీనర్ మహేంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, సర్పంచ పుల్లయ్య యాదవ్, స్థానిక నాయకులు గంగయ్య యాదవ్, లక్ష్మినారాయణ, రామకృష్ణారెడ్డి, నానికుమార్‌రెడ్డి, అంజనేయులు, పవన్‌కుమార్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకునేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని.. సంక్షేమ పథకాలే జగన్‌ను మళ్లీ సీఎం చేస్తాయని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన సివిల్‌సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, ఆ వార్డు కౌన్సిలర్ రామాంజనమ్మలతో కలసి సుంకులమ్మ ఆలయం, బ్రాహ్మణపల్లె రోడ్డు, మైత్రి లే ఔట్, రంగనాథస్వామి కూరగాయల మార్కెట్, బైపాస్‌రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుకే మీ అమూల్యమైన రెండు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్‌బాబు, కౌన్సిలర్లు కోడి రమణ, రంగనాయకులు, రాము, సిద్దయ్య, నూరుబాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్, వైఎస్సార్సీపీ నాయకులు కొంగనపల్లి మురళీ, ఖాదర్‌బాషా, కొమెర హరినాథ్, మధు, సంపత్, ప్రశాంత్, శేఖర్ నాయుడు, మస్తాన్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మండలంలోని వేపరాల గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. చేనేతల కష్టాలు చూసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతన్న కుటుంబానికి ఏడాదికి రూ.24 వేలు లబ్ధిదారుల ఖాతాల్లో వేశారన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి నేతన్నకు రూ.3వేలు పింఛన్ ఇచ్చిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం వేపరాల గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, చేనేత నాయకుడు బడిగించల చంద్రమౌళి, విజయలక్ష్మీ, విష్ణు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్సీపీ నాయకులు వైఎస్ యువరాజ్‌రెడ్డి, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అయ్యవారిపల్లె, అలవలపాడు పంచాయతీ పరిధిలోని చెర్లోపల్లి, ఎస్సీకాలనీ, బీసీకాలనీలలో స్థానిక నాయకులతో కలిసి వారు ఎన్నికల ప్రచారం చేపట్టారు. గత ప్రభుత్వ పాలనలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, అయ్యవారిపల్లి సర్పంచులు పావని రామగంగిరెడ్డి, సివిల్‌సప్లై డైరెక్టర్ షబ్బీర్‌వలి, మాజీ సర్పంచులు ప్రసాద్‌రెడ్డి, పాలేటిరెడ్డి, ఉత్తయ్య, రవిశంకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వైఎస్సార్సీపీ నేతలు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని సురభి గ్రామం దళితవాడ, పోలిశెట్టిపల్లె, వడ్డెపల్లె పాతనాగలగుట్టపల్లె, అగ్రహారంలలో మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి మాజీ ఎమ్మెల్సీ సతీష్‌రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డితో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. చంద్రబాబును నమ్మి ఓట్లేస్తే అందరిని నట్టేట ముంచుతాడన్నారు. జగనన్న, అవినాష్‌రెడ్డిలను గెలిపిస్తే మన పథకాలు మన ఇంటి వద్దకు వస్తాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, స ర్పంచ్ శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షుడు వేదమూర్తి, మాజీ సర్పంచ్ చలపతి, నేతలు మధుసూదనరెడ్డి, సూర్యప్రసాదరెడ్డి, తులసి, సుబ్బయ్య, రాంబాబు, రాజబాబు, గంగయ్య, నాగరాజు, వెంకటరమణ, సుధాకరరెడ్డి, నాగార్జునరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మండలంలోని బలిజపల్లి, గంగనపల్లె గ్రామాల్లో మండల వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మండల పరిశీలకులు రామమునిరెడ్డిలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో గంగనపల్లె, బలిజపల్లి గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు బాలగంగిరెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, రంగారెడ్డి, చంద్రారెడ్డి, గంగిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : రాష్ట్రంలో సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యమని ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని దాగలేరు, గుండ్లపల్లె గ్రామాల్లో ఆయన వైఎస్సార్సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ కె వెంకటబయపురెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలతో కలిసి ఆయా గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పేదల అభ్యున్నతి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలకు ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ అర్జున, ఎంపీటీసీ లక్ష్మీదేవి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, గండిదేవస్థాన మాజీ డైరెక్టర్ రెడ్డయ్య, వైఎస్సార్సీపీ నాయకులు శ్రీనివాసులరెడ్డి, శివరామిరెడ్డి, జయరామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, సాంబశివారెడ్డి, వెంకటనారాయణ, రామాంజనేయరెడ్డి, ఉత్తయ్య పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్సీపీ మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోమన్నూతల గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, పేద, బడుగు, బలహీన వర్గాలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాలన్నారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరువు, కాటకాలు తాండవిస్తాయన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పీపీ సుబ్బారెడ్డి, యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ రమేష్‌కుమార్‌రెడ్డి, మండల వైఎస్సార్సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, కోమన్నూతల సర్పంచ్ పుల్లారెడ్డి, ఎంపీటీసీ రాజు, లక్ష్మిరెడ్డి, ఓబనాథరెడ్డి, హేమపతిరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : సంక్షేమ పాలన సాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు పొన్నపురెడ్డి శివారెడ్డి తెలిపారు. మండలంలోని నెమళ్లదిన్నె గ్రామంలో ఆయన గ్రామ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గిరిధర్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ధీరజ్‌కుమార్‌రెడ్డి, ఈశ్వరరామిరెడ్డి, శివశంకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తులసిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పులివెందులలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు



వేంపల్లెలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ యువరాజ్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, తదితరులు



తొండూరులో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న మండల వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి



వేముల : ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి



లింగాల : ఎన్నికల ప్రచారంలో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి



పెద్దముడియం : నెమళ్లదిన్నెలో ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చక్రాయపేట : ఫ్యాన్ గుర్తుకు ఓటేయమని ప్రజలను అడుగుతున్న వైఎస్ కొండారెడ్డి

వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా



పులివెందులలో ఆర్ఓ మునికుమార్‌కు రాజీనామా లేఖలను అందజేస్తున్న వలంటీర్లు

పులివెందుల టౌన్ : పట్టణంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. స్థానిక భాకరాపురంలోని 25 మంది వలంటీర్లు ఒక్కసారిగా రాజీనామా లేఖను మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ ఆఫీసర్, మేనేజర్ మునికుమార్‌కు అందజేశారు. అలాగే పట్టణంలోని మొత్తం 72 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు తెలిసింది.ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వై ఎస్ అవినాష్‌రెడ్డిల కోసం స్టార్ క్యాంపెనర్‌లుగా ఉండి ప్రజలకు, మన ప్రాంతానికి చేసిన అభివృద్ధి గురించి వివరించాలనే రాజీనామా చేసినట్లు తెలిపారు.

కమలాపురంలో..

కమలాపురం : కమలాపురం లోని 4వ వార్డు సచివాలయంలో పని చేస్తున్న 6 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. సోమవారం వారు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ జ్యోతికి అందజేశారు. వలంటీర్ల రాజీనామాలను ఆమోదించినట్లు ఎంపీడీఓ తెలిపారు. రాజీనామా చేసిన వలంటీర్లు శివశంకర్, హుస్సేన్ బాషా, లక్ష్మీ ప్రసన్న, రాజ షరీఫ్, వనిత, మీనాక్షిలు మాట్లాడుతూ తాము జగనన్నకు మద్దతు తెలుపుతున్నామన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో జగనన్నకు ఓట్లు వేయించి అత్యధిక మెజార్టీతో విజయం సాధించేలా కృషి చేస్తామన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మున్సిపల్ పరిధిలో, మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో ఉన్న ఉండే 36 మంది వలంటీర్లు వారి పదవులకు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. ఈ రాజీనామా పత్రాలను మున్సిపల్ కమిషనర్ రామక్రిష్ణయ్య, ఎంపీడీఓ జాషువాలకు సోమవారం అందజేశారు. వలంటీర్లు మాట్లాడుతు జమ్మల మడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవి నాష్‌రెడ్డిల గెలుపు కోసం స్టార్ క్యాంపెయినర్‌లుగా ఉండి ప్రజలకు మన ప్రాంతానికి చేసిన అభివృద్ధి గురించి వివరించాలనే ఉద్దేశంతో తమ రాజీనామా లు చేసినట్లు వారు తెలిపారు. మున్సిపల్ పరిధి లోని 5వ సచివాలయం పరిధిలో 12 మంది , 1వ సచివాలయ పరిధిలో 12 మంది, 6వ సచివాలయంలో 2, కలమల్ల జసచివాలయ పరిధిలో 10 మంది రాజీనామాలు చేశారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : స్థానిక సచివాలయ పరిధిలో 24 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఎంపీడీఓ శ్రీధర్‌కు పత్రాలను అందించారు. రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథరెడ్డి, కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి గెలుపునకు కృషి చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తామన్నారు.

స్ట్రాంగ్ రూంకు చేరిన ఈవీఎంలు



ఈవీఎంలు ఉన్న ట్రంక్ పెట్టెలను తీసుకు వెళ్తున్న సిబ్బంది

కమలాపురం : మే 13వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్‌కు అవసరమైన ఈవీఎంలు కమలాపురంలోని గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌కు చేరాయి. సోమవారం కమలాపురం సీఐ రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో ఎస్‌ఐ హృషికేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రత్యేక వాహనంలో ఈవీఎంలు ఎన్నికల అధికారులు తీసుకువచ్చారు. కమలాపురం, వల్లూరు తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, అన్ని పార్టీల నాయకుల సమక్షంలో ప్రత్యేక వాహనంకు వేసిన లాక్‌లు తెరిచి ట్రంక్ పెట్టెల్లో ఉన్న కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లను గురుకుల పాఠశాలలోని స్ట్రాంగ్ రూంలో భద్ర పరిచారు. ఈ సందర్భంగా ఏఆర్‌ఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గానికి 250 యూనిట్లు అవసరం కాగా 301 యూనిట్లు వచ్చాయని, ఇవి పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన యూనిట్లు అన్నారు. అసెంబ్లీకి సంబంధించిన యూనిట్లు కూడా త్వరలోనే వస్తాయని, వాటిని ఇదే కాంపౌండ్‌లో ఉన్న స్ట్రాంగ్ రూంలో భద్ర పరుస్తామన్నారు. 24 గంటలు సీసీ కెమెరాల నిఘా ఉంటుందని, ఎన్నికల తేదీ నాడు సిబ్బందికి ఓటింగ్‌కు కోసం వాటిని అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం

పులివెందుల : నియోజకవర్గంలో మే 13వ తేదీన జరిగే పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని ఆర్‌ఓ వెంకటేశులు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 25వ తేదీ వరకు అభ్యర్థుల నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. అభ్యర్థుల నామినేషన్లు మినీసెక్రటేరియట్‌లోని ఆర్‌ఓ ఆఫీసులో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. నామినేషన్లు వేసే అభ్యర్థుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని.. నామినేషన్ వేసే విషయంలో వారికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల ఖర్చుల వివరాల కోసం విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, మూడు చెక్ పోస్టులు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదివారం 14వ తేదీ వరకు ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ఒక వారంలో వారికి అర్హత ఉంటే ఓటు హక్కు కల్పిస్తామన్నారు. అలాగే అభ్యర్థులకు షాడో టీం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ పోస్టల్‌లో పంపడం కానీ, తీసుకోవడం కానీ ఉండదన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఒక తేదీ ప్రకటించి ఆ రోజు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం వృద్ధులు, మంచానికి పరిమితమైన వారికి ఏర్పాటు చేసిన టీంల ద్వారా ఇంటివద్దనే ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. మే 13వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు.

ఎన్నికల తరువాత బెంగళూరుకే ఆది పరిమితం

జమ్మలమడుగు : మే 13 ఎన్నికల తరువాత ఆదినారాయణరెడ్డి బెంగళూరులోని హెడ్ ఆఫీస్ క్లబ్బుకే పరిమితమైతాడని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మైలవరం మండలంలోని వేపరాల గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకునే ఆలోచన ఆయనకు లేదన్నారు. నియోజకవర్గంలో ఎప్పుడైనా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకోలేదన్నాడు. ప్రస్తుతం ఐదు సంవత్సరాల తర్వాత అన్న కుమారుడికి రావలసిన టిక్కెట్‌ను లాక్కొని పోటీలో నిలబడుతున్నాడన్నారు. మే 13 తరువాత బెంగళూరులోని ఆయన హెడ్ ఆఫీసు క్లబ్బుకు వెళ్లపోవడం ఖాయమన్నారు.

తాము అధికారంలోనికి వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం పథకాలను అమలు చేసి నేడు ప్రజలలోనికి వెళ్లి ఓట్లు అడుగుతున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు 15 సంవత్సరాల కాలంలో ఆదినారాయణరెడ్డి ఎటువంటి అభివృద్ధి చేయలేదని కేవలం తనస్వార్థం కోసం అధికారాన్ని వాడుకుని సంపాదించుకోవడమే పనిగా పెట్టుకున్నారన్నారు.


సంక్షేమ పథకాలను వివరించండి



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బూత్ కమిటీల సభ్యులకు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక బ్రాహ్మణ వీధిలో వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బూత్ కమిటీల సభ్యులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. మండలంలో వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం చెన్నూరు అరుంధతినగర్‌లోని మొయిల కాలువ శంకరయ్య కుమార్తె వివాహానికి ఆయన చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డితో హాజరై వధువు అఖిల, వరుడు బాలగురువయ్యలను ఆశీర్వదించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి



లింగాల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రమాదేవి



సింహాద్రిపురం సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సాల్మన్‌రాజ్



ఎర్రగుంట్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జాషువా

లింగాల : ప్రస్తుత వేసవి కాలంలో మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని, వాటిని వెంటనే యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఎంపీపీ రమాదేవి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అంబకపల్లె, ఇంటిఓబయ్యపల్లె తదితర గ్రామాల్లోని ఎస్సీ, బీసీ కాలనీలలో తాగునీటి సమస్య తలెత్తిందని, వాటిని పరిష్కరించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆమె అన్నారు. ఉపాధిహామీ ఏపీఓ గంగరాజు మాట్లాడుతూ ఉపాధిహామీ పనులను అన్నిగ్రామాల్లో ప్రారంభించి ప్రతి కూలికి రూ.300ల చొప్పున వేతనం చెల్లిస్తున్నామన్నారు. వివిధ రకాల పండ్ల మొక్కలను ఉపాధిహామీ ద్వారా అందిస్తున్నామని, 5 ఎకరాలలోపు ఉన్న ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పండ్ల తోటలను సాగుచేయాలన్నారు. ఎంపీడీఓ తేజోత్స్న మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి తీర్మానాలు చేపట్టలేదన్నారు. ప్రజల యొక్క సాధారణ సమస్యలపై చర్చించాలన్నారు. ఉపాధిహామీ పథకంలో పెండింగ్‌లో ఉన్న కూలీల వేతనాలు చెల్లించామన్నారు. మెటీరియల్ పేమెంట్ కింద వివిధ పనులకు సంబంధించి రూ. 3.60 కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. ఏఓ లోకేశ్వరరావు, మండల వైఎస్సార్సీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివారెడ్డి, ఎంఈఓ నారాయణరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ మనోహర్‌రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఎంపీపీ అరుణ అధ్యక్షతన ఎంపీడీఓ సాల్మన్‌రాజ్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కేవలం ప్రజల అవసరాలైన తాగునీరు, గృహాలకు సంబంధించిన సమస్యలపై మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించడం జరిగింది. దిద్దేకుంట, బలపనూరు, తదితర గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా బోర్లు మంజూరు చేయాలని ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఎంపీడీఓ స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి అనుమతి తీసుకుని సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ పద్మనాభరెడ్డి, వివిధ శాఖల అధికారులు, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ నజీర్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ జాషువా అధికారులను కోరారు. సోమవారం ఎంపీడీవో సభా భవనంలో ఉపమండలాధ్యక్షుడు మల్లు వెంకట మోహన్‌రెడ్డి, పొన్న శ్రీనుల అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యలైన నీటి సమస్య, కరెంటు సమస్యలు పరిష్కరించాలన్నారు. మండల పరిధిలోని వివిధ శాఖల అధికారుల వారి అభివృద్ధి నివేదికలను తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రహమతులయ్య, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.